RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

9 జనవరి 2023

సోమవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :310

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ బీఎస్పీ



హైదరాబాద్ : బీఎస్పీ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవించే, రక్షించే పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగం ప్రకారమే పార్టీ నడుచుకుంటుందని ఆయన తెలి పారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రవీణ్ కుమార్ పూలమాలవేసి జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..



## గొర్రెల మందలు.. వందలు వందలు

- అద్భుతం చేసిన కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకం
- వందలు, వేలుగా పెరిగిన గొర్రెల మందలు
- పాలమూరు జిల్లా నుంచి పొరుగు రాష్ట్రాలకు
- ఏపీ పొలాలకు ఎరువులిస్తున్న మన గొర్లు
- మందలు నిలుపుకొనేందుకు ఏపీ రైతుల పోటీ
- కర్నూలు, గుంటూరు జిల్లాల్లో భారీ డిమాండ్
- మందల యజమానులకు డబ్బు, సరుకులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మందలకు మందలు.. రోడ్ల వెంట కిలోమీటర్ల కొద్దీ బారులు.. పచ్చిక భూముల్లో ఎటుచూసినా గుంపులు గుంపులు .. కృష్ణానది పరీవాహక ప్రాంతం గొర్రెలతో కళకళలాడుతున్నది. తెలంగాణ ప్రాంతానికి చెందిన గొర్రెలు భారీ సంఖ్యలో నది దాటి ఏపీలోని పలు ప్రాంతాల్లో మేత మేయడానికి వెళ్తున్నాయి. డీసీఎంలు, పుట్టీలు, టాటా ఏస్ వాహనాల్లో భారీ సంఖ్యలో గొర్రెలను పాలమూరు

వివరాలు 2లో..

# పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

- కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మంత్రి కేటీఆర్ లేఖ
- త్వరలో కేంద్ర బడ్జెట్
- పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించాలన్న కేటీఆర్
- ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విజ్ఞప్తి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలోని పట్టణాల అభివృద్ధి కోసం రానున్న బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పట్టణాల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు వచ్చే బడ్జెట్లో ఐనా సరిపోయే అన్ని నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్, వరంగల్, ఇతర పురపాలికల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు ఇవ్వడమో లేదంటే హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాలకు ఒక ప్రత్యేక ప్యాకేజీ ఐనా కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రానికి ఉన్న వివక్షతోనే కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అదనంగా ఒక్క రూపాయి కూడా రాలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అవార్డులతో ఇప్పటికైనా తమ ప్రభుత్వ పనితీరును మోడీ సర్కార్ గుర్తించిందన్న ఆశాభావంతో.. మరిన్ని నిధులు కేటాయిస్తారన్న నమ్మకంతో ఈ లేఖ రాస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. భవిష్యత్ అంచనాలు, అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న 68 పురపాలికలను 142కు పెంచుకున్న విషయాన్ని తన లేఖలో కేటీఆర్ ప్రస్తావించారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం వ్యూహాత్మక నాలా అభివృద్ధి ప్రాజెక్టు– కాంప్రహెన్సీ రోడ్ మెయింటనెన్స్ ప్రాజెక్ట్– , హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్– మూసి రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్– తెలంగాణ ఫైనాన్స్ అండ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – వంటి సంస్థల ఏర్పాటుతో పాటు... అనేక స్పెషల్ పర్పస్ వెహికల్?లను ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు వేగంగా పూర్తి కావడం వల్లనే..



వివరాలు 2లో..

## అమృత్ పథకంలో భాగంగా రాష్ట్రానికి రూ.833.36 కోట్లు

- స్మార్ట్ సిటీస్ కింద కేంద్రం రూ.392 కోట్లు..
- ఇకనైనా మోసపూరిత హామీలను కట్టిపెట్టండి
- బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే స్మార్ట్ సిటీస్ మిషన్?లో భాగంగా వరంగల్, కరీంనగర్ పట్టణాలకు ఇప్పటికే 392 కోట్లు విడుదల చేశామన్నారు. అమృత్ పథకంలో భాగంగా రాష్ట్రం నుంచి ఎంపికైన 12 పట్టణాలకు 833.36 కోట్లు విడుదల చేశామని చెప్పారు. అమృత్ 2.0 లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 143 పట్టణాలలో 2,780 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకంలో రాష్ట్రానికి 2,49,465 ఇళ్లు మంజూరు చేయగా..

వివరాలు 2లో..



## కుస్తీ పోటీలకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రాచీన క్రీడ అయిన రెజ్లింగ్ ను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఒలింపిక్స్ లో

వివరాలు 2లో..

## నేడు ఢిల్లీకి బండి సంజయ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ రేపు సాయం త్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఢిల్లీలోనే ఉండనున్నారు. రెండు రోజుల పర్యటన నేపథ్యంలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సంజయ్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై నడ్డాతో సంజయ్ చర్చించనున్నట్లుగా సమాచారం. దీంతో సంజయ్ పర్యటనపై ఆసక్తి నెలకొంది.



## ముగ్గురు సీఎంల చేతుల మీదుగా కంటి వెలుగు రెండోదశ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈ నెల 18న నిర్వహించనున్న ఖమ్మం బహిరంగసభలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద నేత్రపరీక్ష కార్యక్రమాన్ని మూడు

వివరాలు 2లో..




## ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధంగా ఉన్నా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. చేపలు నీళ్ళల్లో ఉండటం సర్వసాధరణం. నీళ్ళల్లో ఉండే చాప బయటకు వస్తే బతకదు. అదేవిధంగా రాజకీయ నాయకుడు ప్రజల్లో ఉన్ననాడే, వారితో మమేకమై,



వివరాలు 2లో..

## బీజేపీలో చేరితే పాపాలన్నీ పోతయ్



వామపక్ష నేతలను బీజేపీలో చేరాలని విజ్ఞప్తి చేస్తూ త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా చేసిన వ్యాఖ్యలు వైరల్?గా మారాయి. బీజేపీ పార్టీ గంగానది లాంటిదని.. తమ పార్టీలో చేరితే పాపాలన్నీ తొలగి పుణ్యం వస్తుందని అన్నారు. "రైలు బోగీల్లో ఇంకా ఖాళీలున్నాయి. ఖాళీ బోగీల్లో కూర్చోండి. ప్రధాని మోడీ మనం

వివరాలు 2లో..

## 12 నంచి సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ జిల్లాల్లో పర్యటించను న్నా రు. మూడు జిల్లాల్లో కొత్తగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్లను ఆయన ప్రారంభిం చనున్నారు. జనవరి 12న మహబూబా బాద్ నూతన కలెక్టరేట్‌ను



వివరాలు 2లో..

## ప్రజల్లోకి వెళ్లనివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుంది

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైసీపీ చేస్తున్న అరాచకాలపై చర్చించామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి వచ్చిన పవన్ కళ్యాణ్ ఆయనతో భేటీ అయ్యారు. ఇరువురి మధ్య జరిగిన భేటీలో ప్రధానంగా ఏపీ రాజకీయాలపై చర్చించారు. అలాగే.. రాష్ట్రంలో పెన్షన్లు తొలగించిన అంశం, రైతులకు గిట్టుబాటు ధర, లా అండ్ ఆర్డర్ సమస్యతో పాటు పలు అంశాలపై చర్చించామని పవన్ కళ్యాణ్ తెలిపారు. బ్రిటీష్ కాలం నాటి జీవోలు తీసుకొచ్చి.. ప్రజల్లోకి తమను వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆయన

వివరాలు 2లో..




## పసిఫిక్ మహాసముద్రంలో భారీ భూకంపం

- వనౌటు ద్వీపం వద్ద భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.0 తీవ్రత
- సునామీ హెచ్చరిక జారీ
- ఎత్తయిన ప్రదేశాలకు పరుగులు తీసిన ప్రజలు
- కాసేపటికి సునామీ హెచ్చరిక ఉపసంహరణ

**హైదరాబాద్ :** భూకంపాలకు నెలవైన పసిఫిక్ మహాసముద్రంలో భారీ భూకంపం సంభవించింది. పసిఫిక్ ద్వీపదేశం వనౌటు తీరానికి సమీపంలో ఈ భూకంపం చోటుచేసుకుంది. రిక్టర్ స్కేలుపై దీని

వివరాలు 2లో..



# గొర్రెల మందలు.. వందలు వందలు

- మొదటి పేజి తరువాయి

ఉమ్మడి జిల్లా నుంచి ఏపీలోని నంద్యాల, కర్నూల్ జిల్లాలకు తీసుకువెళ్తున్నారు. దీంతో తెలంగాణ నుంచి వచ్చిన గొర్రెల మందలకు ఈ ప్రాంతంలో భారీ డిమాండ్ ఏర్పడింది. అక్కడి రైతులు తమ పొలాల్లో మందలను రాత్రికి నిలబెట్టాలని గొర్రెల యజమానులను కోరుతున్నారు. ఇందుకు ప్రతిఫలంగా పొలం యజమానులు గొర్రెల కాపరులకు బట్టలు, భోజన పదార్థాలు ఉచితంగా ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నద్యాల జిల్లాలోని పొలాల్లో మందలు పెట్టేందుకు తోలుకెళ్తున్న తెలంగాణ గొర్రెల కాపరులు

**దశ మార్చిన గొర్రెల పంపిణీ**

గొల్లకురుమల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ 2017-18లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారు. మొదటి విడతలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు రూ.900 కోట్ల విలువైన దాదాపు 12 లక్షల గొర్రెలను పంపిణీ చేశారు. నేడు ఈ సంఖ్య రెట్టింపైంది. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను తమ వద్దే ఉంచుకొని వాటికి పుట్టిన పిల్లలను మాత్రమే యజమానులు అమ్ముకొంటున్నారు. వాటిలోనూ మగ గొర్రెలను మాత్రమే అమ్మి, ఆడవాటిని మందలోనే ఉంచటంతో పునరుత్పత్తి పెరిగి భారీ మందలు ఏర్పడుతున్నాయి. నేడు ఈ మందలను చూస్తే గొర్రెల పంపణీ పథకం ఎంతటి అద్భుత ఫలితాలు ఇచ్చిందో తెలిసిపోతుంది.

**మందల క్యూ**

పక్కనే నల్లమల అటవీ ప్రాంతం ఉండటం, భారీగా సాగుభూములు అందుబాటులోకి రావటంతో పాలమూరు జిల్లాలో గొర్రెల పంపిణీ పథకం అద్భుత ఫలితాలు ఇచ్చింది. లక్షల సంఖ్యలో గొర్రెల ఉత్పత్తి పెరిగింది. అనేక కుటుంబాలకు రెండు విడతలుగా గొర్రెలను సర్కార్ పంపిణీ చేసింది. ఆ గొర్రెల పునరుత్పత్తితో వాటి సంఖ్య భారీగా పెరిగింది. వీటిని మేపడానికి భారీగా బీడు భూములు అవసరం పడటంతో ఏపీకి తోలుకెళ్తున్నామని మందల యజమానులు తెలిపారు. గతంలో మందలను నదీతీర ప్రాంతాల్లో మేపేవారు. ఇప్పుడు అక్కడి భూములు సరిపోవటం లేదని, అందువల్లే ఏపీకి తోలుకెళ్తున్నామని తెలిపారు. పొద్దంతా గడ్డిమేసిన తర్వాత గొర్రెలను రాత్రిపూట కాపరులు ఒకచోట నిలుపుతారు. అక్కడ గొర్రెలు వదిలే మలమూత్రాలు పంటలకు బలమైన ఎరువులుగా ఉపయోగపడుతాయి. ఏపీలోని రైతులు మందలను తమ పొలాల్లో నిలుపుకొనేందుకు పోటీ పడుతున్నారు. ఒకరోజు పొలంలో మందను నిలిపితే తిండి గింజలతోపాటు, కొంత డబ్బు కూడా ఇస్తున్నారు. తమ భూముల్లో నిలిపిన గొర్రెలకు రైతులు పూజలు చేస్తుండటం విశేషం.

**మంద నిలిపితే ఎరువులు అవసరం లేదు**

గొర్రెల మందలను పొలాల్లో నిలిపితే ఆ ఏడాది పంటకు ఇతర ఎరువులు వేయాల్సిన అవసరం రాదని రైతులు చెప్తున్నారు. గొర్రెల మలమూత్రాలు సహజ ఎరువుగా పొలానికి బలాన్నిస్తాయి. ఫలితంగా ఆ పొలంలో పంట దిగుబడి పెరుగుతుంది. ఆంధ్రాలో గొర్రెలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. దీంతో మేతకు వెళ్లే తెలంగాణ గొర్రెలను తమ పొలాల్లో నిలపాలని ప్రతి సీజన్‌లో అక్కడి రైతులు కోరుతున్నారు. వానకాలం, యాసంగి కోతలు అయ్యాక మందలను తిరిగి తీసుకొస్తారు. దాదాపు ఆరునెలల పాటు ఈ వలస కొనసాగుతుంది. రోడ్ల మీద గొర్రెల మందలు వెళ్తుంటే ట్రాఫిక్‌జాం అవుతుంటుంది. జాతీయ రహదారి వెంట ఏపీలోని పలు ప్రాంతాలకు, కృష్ణా పరీవాహక ప్రాంతాలకు గొర్రెల మందలను కాపరులు తీసుకెళ్తున్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూర్, జూపాడు బంగ్లా, బన్నూరు, బ్రాహ్మణ కొట్కూరు, నందికొట్కూరు, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో రహదారులన్నీ గొర్రెలతో నిండిపోతున్నాయి.

## ప్రజల్లోకి వెళ్లనివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుంది

- మొదటి పేజి తరువాయి

ఆరోపించారు. తాను విశాఖ పర్యటనకు వెళ్లిన సమయంలో వెహికిల్ కూడా దిగనివ్వలేదని పవన్ విమర్శించారు.

**అల్లర్లకు వైసీపీనే కారణం: చంద్రబాబు**

రాష్ట్రంలో సభలు పెట్టి వైసీపీ సొల్లు కబుర్లు చెబుతోందని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ సమావేశాలకు ఎలాంటి అనుమతులు అవసరం లేదు కాని.. ప్రతిపక్ష పార్టీలు సభలు పెడితే మాత్రం అనుమతులు తీసుకోవాలని అని ఆయన మండిపడ్డారు. కందుకూరు, గుంటూరు సభల్లో జరిగిన అల్లర్లకు వైసీపీనే కారణమని విమర్శించారు. జీవోలు తమకు వర్తిస్తాయి కాని.. వైసీపీకి కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. వైసీపీ మాత్రం సభలు, సమావేశాలు, ర్యాలీలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా సెలబ్రిటీలు, రాజకీయ నేతల సమావేశాలకు జనాలు రావడం సహజం.. లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయాల్సిన బాధ్యత పోలీసులది, ప్రభుత్వానిది అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ముగ్గురు సీఎంల చేతుల మీదుగా కంటి వెలుగు రెండోదశ

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రాల ముఖ్యమంత్రుల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, కేరళ సీఎం పినరాయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా కంటివెలుగు కార్యక్రమం, ఉచితంగా కండ్లద్దాల పంపిణీకి సంబంధించిన విషయాలను వారికి సీఎం కేసీఆర్ వివరించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం గతంలో నిర్వహించిన తొలి విడత కంటివెలుగు కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంతగా సుమారు 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సారి అవసరాన్ని బట్టి దాదాపు 60 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కుస్తీ పోటీలకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తది

- మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు రెజ్లింగ్ లోనే ఎక్కువ పతకాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన హింద్ కేసరి 2022, 51వ సీనియర్ నేషనల్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 85 కేజీల మహిళల రెజ్లింగ్ మ్యాచ్ ను ఆమె వీక్షించారు. టైటిల్ మ్యాచ్ లో విజయం సాధించిన విజేతలను, రన్నరప్ గా నిలిచిన క్రీడాకారులను కవిత అభినందించారు.అనంతరం మాట్లాడిన కవిత.. రెజ్లింగ్ అంటే బలమే కాదు తెలివి, టెక్నిక్, స్పీడ్ ప్రదర్శించే క్రీడ అని అన్నారు. కుస్తీ పోటీలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందన్నారు. దంగల్ అంటే దమ్మున్న క్రీడ.. దమ్మున్న క్రీడలో పాల్గొనే క్రీడాకారులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ ప్రోత్సహిస్తారని ఆమె పేర్కొన్నారు. విజయ్ కుమార్ యాదవ్ గౌరవార్థం జరుగుతున్న ఈ రెజ్లింగ్ పోటీలకు హాజరు కావడం సంతోషంగా ఉందని కవిత చెప్పారు.

## బీజేపీలో చేరితే పాపాలన్నీ పోతయ్

- మొదటి పేజి తరువాయి

చేరాల్సిన గమ్యానికి చేరుస్తారు' అని అన్నారు. త్రిపురలో లెఫ్ట్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతోమంది హత్యకు గురయ్యారని మాణిక్ సాహా ఆరోపించారు. ఇందుకు కాకబర్‌బన్ కూడా మినహాయింపు కాదన్నారు. కమ్యూనిస్టులు.. ప్రజల హక్కులను అణచివేసి త్రిపురను ఏళ్ల తరబడి పాలించారని ఆయన ఆరోపించారు. ఇక ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని సాహా ధీమా వ్యక్తం చేశారు.

## అమృత్ పథకంలో భాగంగా రాష్ట్రానికి రూ.833.36 కోట్లు

- మొదటి పేజి తరువాయి

వీటి నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే 3,128.14 కోట్లు రూపాయలను విడుదల చేశామని చెప్పారు. దేశంలో పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కేంద్రం 2015లో స్మార్ట్ సిటీస్ మిషన్, అటల్ మిషన్ ఫర్ రెజువినేషన్, అర్బర్ ట్రాన్స్ఫర్మేషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకాలను ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. స్మార్ట్ సిటీస్ మిషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా 100 నగరాలను ఎంపిక చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా వరంగల్, కరీంనగర్ పట్టణాలను ఎంపిక చేశామన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కార్యక్రమం కింద వరంగల్ కు రూ. 500 కోట్లు, కరీంనగర్ కు రూ. 500 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తదుపరి విడత నిధులను విడుదల చేయాలంటే, రాష్ట్ర ప్రభుత్వం తన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాల్సి ఉంటుందన్నారు.

## పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

- మొదటి పేజి తరువాయి

మెర్సర్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్?లో వరుసగా ఆరోసారి అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ స్థానం దక్కించుకుందన్నారు.

ఎయిర్ పోర్టు ఎక్స్ ప్రెస్ మెట్రో ప్రాజెక్టుకి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలపాలని కేటీఆర్ కోరారు. రూ.6,250 కోట్ల బడ్జెట్?తో 31 కిలోమీటర్ల మేర ఈ ప్రాజెక్టుని నిర్మించ తలపెట్టామన్నారు. హైదరాబాద్ నగరంలో 20 కిలోమీటర్ల మేర నిర్మించే మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం కోసం దాదాపు 3050 కోట్లు ఖర్చు అవుతున్నాయని, ఇందులో 15% మూలధన పెట్టుబడిగా 450 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించాలన్నారు. నగరంలో మురుగు నీటిని శుద్ధి చేయాలన్న ప్రణాళికలో భాగంగా... రూ.4,961 కోట్ల అంచనా వ్యయంతో 1591 సామర్థ్యంతో.. 41 ఎస్టిపిల నిర్మాణం జరుగుతుందని కేటీఆర్ చెప్పారు.. రూ. 3,722 కోట్ల వ్యయంతో 2232 కిలోమీటర్ల మేర భారీ మురుగునీటి సరాఫరా నెట్ వర్క్ ను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరయ్యే రూ.8,684 కోట్ల వ్యయంలో కనీసం మూడో వంతును స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం భరించి తెలంగాణకు మద్దతు ఇవ్వాలని మంత్రి కేటీఆర్ కోరారు.

## పసిఫిక్ మహాసముద్రంలో భారీ భూకంపం

- మొదటి పేజి తరువాయి

తీవ్రత 7.0గా నమోదైంది. పోర్ట్ ఓర్లీ అనే గ్రామానికి 25 కిలోమీటర్ల దూరంలో 27 కిమీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. భారీ ప్రకంపనలతో వనౌటుతో పాటు, న్యూకలెడోనియా, సాల్మన్ ఐలాండ్స్ కు కూడా సునామీ హెచ్చరిక జారీ అయింది. దాంతో ప్రజలు సమీపంలోని ఎత్తయిన ప్రదేశాలకు పరుగులు తీశారు. అయితే, కాసేపటి తర్వాత సునామీ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ తీర ప్రాంతాలకు ప్రజలు దూరంగా ఉండాలని వనౌటులోని ఫ్రెంచ్ దౌత్యకార్యాలయం సూచించింది.

కాగా, కొందరు ప్రజలు తమ నివాసాల్లో భూకంపం ప్రభావంతో నష్టం వాటిల్లినట్టు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. న్యూజిలాండ్ కూడా ఈ పవర్ ఫుల్ భూకంపంపై స్పందించింది. సునామీ భయమేమీ లేదని స్పష్టం చేసింది.

## ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు : ప్రభుత్వ విప్ బాల్క సుమన్

**హైదరాబాద్** : రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హెూళీ కేరి తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

**హైదరాబాద్** అల్లూరి జిల్లా చింతూరు మండలం లోని ఇర్కంపేటలో ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. వివరాలు ఇలా ఉన్నాయి.. పురుటి నొప్పులతో భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చేరిన గర్భిణి కమల పరిస్థితి విషమించడంతో.. వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేశారు. వైద్యం చేస్తున్న క్రమంలోనే శిశువు ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయం తెలిసిన భర్త ఐతయ్య గుండెపోటుతో మృతి చెందగా.. కొద్దిసేపటికే భర్త మృతి చెందిన విషయం తెలిసి భార్య కమల(27) మృతి చెందింది. వీరికి నలుగురు ఆడపిల్లలు ఉన్నారని, ప్రభుత్వమే చాన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధంగా ఉన్నా

- మొదటి పేజి తరువాయి

అభిమానం పొందిననప్పుడే నాయకుడిగా రాణించగలుగుతాడన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తనని వారి కుటుంబ సభ్యులుగా గౌరవిస్తున్నారని పొంగులేటి చెప్పారు. జిల్లా ప్రజలు తన మీద చూపిస్తున్న ప్రేమతో రానున్న కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. నాలుగున్నర ఏళ్లలో ఏ పదవి లేకపోయినా, జనం నుంచి అపూర్వ స్పందన వచ్చిందంటూ పొంగులేటి కామెంట్స్ చేశారు. ఇటీవల కూడా పొంగులేటి బీఆర్ఎస్ పై సంచలన వాఖ్యాలు చేశారు. ఇన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో దక్కిన గౌరవమేంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో భవిష్యత్ లో దక్కబోయే గౌరవమేంటో కూడా ఆలోచించాలన్నారు. గత నాలుగున్నరేళ్లలో ఏం ఇబ్బంది జరిగిందో తెలియంది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో తన వెంట ఉన్న ముఖ్యనేతలంతా పోటీ చేసి తీరతారని తేల్చిచెప్పారు.

## రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ బీఎస్పీ

- మొదటి పేజి తరువాయి

మాట్లాడిన ఆయన ... ఆర్టికల్ 25 అన్ని మతాలకు స్వేచ్ఛనిచ్చిందని, అన్ని మతాల విశ్వాసాలను గౌరవించాలని చెప్పారు. మత విశ్వాసాలను అగౌరవ పరచడం, హేళన చేయడం తప్పని అన్నారు. హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ బైరి నరేష్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వనదేవతలైన సమ్మక్క సారలమ్మను హేళన చేసిన చినజీయర్ స్వామిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీరితో పాటుగా రామ్ గోపాల్ వర్మ, గరికపాటిలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బైరి నరేష్ కో న్యాయం, చినజీయర్ స్వామికి మరోక న్యాయం ఉండకూడదని చెప్పారు. బీసీలకో న్యాయము, అగ్రవర్ణాలకో న్యాయం ఉండకూడదన్న ప్రవీణ్ కుమార్ .. అందరికీ సమానంగా న్యాయం ఉండాలని సూచించారు.

## 12 నంచి సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ ప్రారంభిస్తారు. అదేరోజు మధ్యాహ్నం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌ను ప్రారంభించనున్నారు. ఇక సంక్రాంతి పండుగ తరువాత జనవరి 16న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. అక్కడ కొత్తగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. సకల సదుపాయాలతో ఈ జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్లను ప్రభుత్వం నిర్మించింది. ఇక మరికొన్ని జిల్లాలో సమీకృత కలెక్టరేట్ల పనులు నిర్మాణదశలో ఉన్నాయి.

## తాగొచ్చి వేధిస్తున్నాడని.. భర్తను హత్య చేసిన భార్య..



**హైదరాబాద్** : భార్య తన భర్తను హత్య చేసిన ఘటన శంషాబాద్ మండలంలో చోటుచేసుకుంది. నానాజీపూర్ గ్రామంలో నివాసముంటున్న భార్యభర్తల మధ్య నిత్యం గొడవలు జరుగుతూనే ఉన్నాయి. రోజు మద్యం సేవించి వేధిస్తున్నాడని భర్త రాజును భార్య హత్యచేసింది. దీంతో శంషాబాద్ పోలీసులు నిందితురాలని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడిగా చల్ల హరిశంకర్



**హైదరాబాద్** : బీసీ సంక్షేమ, పౌరసరాపరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాలానుసారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్ష నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, గౌరవ కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో నూతనంగా ఎన్నికైన నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నగర కమిటీ సభ్యులను మంత్రి శాలువాతో సన్మానించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజాదరణ : మంత్రి తలసాని

**హైదరాబాద్** : జైన్ సమాజ్, కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఖైరతాబాద్ లో ఏర్పాటు చేసిన ఈవెనింగ్ క్లినిక్ ను మంత్రి తలసాని ప్రారంభించారు. ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత సమాజంలోని పేదల కోసం ఖర్చు చేసినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జైన్ సమాజ్ సేవలు అభినందనీయం అన్నారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కిమ్స్ హాస్పిటల్, జైన్ సమాజ్ ముందుకు రావడం హర్షణీయం అన్నారు.



# ఎమ్ ఆర్ పి ఎస్ నూతన కమిటీ నియామకం: ఈస్ట్ నందమూరి నగర్ బస్తీలో





- వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ నియామకం
- కొయ్యడ వెంకటేష్ మాదిగ, గుగ్గిళ్ల శివకుమార్ మాదిగ హాజరు
- జనవరి 11 వ తేదీన జరగబోయే ఎమ్ ఆర్ పి ఎస్ ఎమ్ ఎస్ పి మరియు అనుబంధ సంఘాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలి
- జాతీయ సదస్సుకు మాదిగ యువకులు పెద్దయెత్తున హాజరు కావాలి.

**మేడ్చల్** మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈస్ట్ నందమూరి నగర్ బస్తీ కమిటీని నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్ మాదిగ మాట్లాడుతూ మిగతా బస్తీల్లో కూడా చదువుతున్న విద్యార్థులు యువకులు మేదావులు అందరూ ఎమ్ ఆర్ పి ఎస్ లో భాగస్వామ్యం అయ్యి మంద కృష్ణమాదిగ అడుగుజాడల్లో నడుస్తూ మాదిగ మరియు ఉపకులాల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్ సి రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ పోరుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బస్తిలో నూతన కమిటీ నియామకానికి అన్నివిధాలుగా సహకరించిన బస్తీ పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అధ్యక్షుడు : టేకులపల్లి రఘు, అధికార ప్రతినిధి : జంజాల సాగర్, ఉపాధ్యక్షులు : నాగారం స్వామి, ప్రధాన కార్యదర్శి : జాన్సన్ కుర్సపల్లి జాన్సన్, ట్రెజరర్ : గడిపే ప్రసన్న, జాయింట్ సెక్రటరీ : చుంచు అజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి : ఎర్రం సందీప్, కొమ్మ గళ్ళ నవీన్, సహాయ కార్యదర్శి : బేగంపేట దినకర్, ముఖ్య సలాదారులుగా : గద్దల బాబు, పాకాల యాదగిరి. ఈ కార్యక్రమంలో రాములు, చికెన్ యాదగిరి, యాదగిరి, ఎల్లయ్య , కరుణాకర్, సోమయ్య, రాములు, బిక్షపతి, పరశు రాం, యాదగిరి, సురేష్, యాదగిరి, పోచయ్య, రాజు, యాదగిరి, మల్లయ్య, బాబు, దిలీప్, బాలరాజ్, ప్రకాష్, యాదగిరి, కిషన్, గుండె రాజు, రమేష్, గడ్డం ప్రశాంత్, సురేష్, సన్నీ, వరుణ్, వినయ్, సంతోష్, ఆంజనేయులు, సురేష్ తదతరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లపు యల్లయ్య దశదిన కర్మకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మద్దిరాల మండల యంపిపి గుడ్ల ఉపేంద్ర-వెంకన్న ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 5000, మరియు 50 కేజీ ల బియ్యం అందజేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మోడెం వెంకన్న గారు, మామిడి చంద్రయ్య,వల్లెపు వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ద్వితీయ మహాసభలకు విజయవంతం బయలుదేరిన జర్నలిస్ట్ లు





**ఇబ్రహీంపట్నం,** రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపుమేరకు టియుడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభలకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని బయలుదేరామని జిల్లా, నియోజకవర్గ జర్నలిస్టు నాయకులు పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టి.యు. డబ్ల్యూ.జే (హెచ్143) యూనియన్ తరపు నుండి మెదక్ జిల్లా పటాన్ చెరువు జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ద్వితీయ రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ 10వ ప్లీనరీకి సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చౌరస్తా నుండి బయలుదేరుతూ చౌరస్తాలో ఉన్న డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతను చాటి చెప్పడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని, రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపుమేరకు ఈ మహాసభలను విజయవంతం చేయడానికి రాష్ట్ర మహాసభలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పెద్ద ఎత్తున జర్నలిస్టులము బయలుదేరామన్నారు. ఇకముందు కూడా టియుడబ్ల్యూజే నిర్వహించే అన్ని కార్యక్రమాలకు ఇదేవిధంగా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జిల్లా జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్, జిల్లా కోశాధికారి చెరుకూరి రాజు,వరికుప్పల అశోక్,పంది సుదర్శన్, చెరుకూరి మల్లేష్, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, సొప్పరి యాదగిరి, అల్లంపల్లి సురేష్, నల్లోల్ల కిషన్, పంది క్రాంతి, బసాపురం దశరథ, శ్యాంమ్ సన్, జుబ్బుర్ కుమార్, గుండె రాఘవేందర్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామ్ చందర్, యారా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొర్రూర్** 23 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి సందడి చేశారు. మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న1999-2000 సంవత్సరం టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం డివిజన్ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ తొర్రూరు లో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బివి రావు మాట్లాడుతూ చదివిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి మంచి గుర్తింపును తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పూర్వ ఉపాద్యాయులు రామిరెడ్డి, సోమిరెడ్డి,సంజీవ్ రెడ్డి,లచ్చి రెడ్డి, సోమయ్య,రాజబాబు,ప్రస్తుత పాఠశాల హెచ్ఎం బివి.రావు లను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలామ్,రమేష్, మల్లేష్,రచ్చ శ్రీను,సలామ్ పాషా, గుగులోతు రవీందర్,జె. స్వామి నాయక్,అలీ సాహెబ్,ఎడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్లీనరి ద్వితీయ మహాసభలకు భారీగా తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు



**కుత్బుల్లాపూర్** టీయూడబ్లూజే-టీజేఎఫ్ ఐజెయు ఆధ్వర్యంలో 10వ ప్లీనరీ ద్వితీయ రాష్ట్ర మహా సభలు పఠాన్ చెరువు లోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహాసభలకు కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు భారీ ఎత్తున తరలివెళ్ళి సభలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజెయు రాష్ట్ర సభ్యులు రంగు వెంకటేష్,రాష్ట్ర నాయకులు శివాజి, యుద్ధండపురం వెంకటేష్, ,సుగ్రీవుడు, కుత్బుల్లాపూర్ టీయూడబ్లూజే అధ్యక్షులు సుధీర్ మంకాల, ప్రధాన కార్యదర్శి క్రిష్ణా రెడ్డి, టెంజూ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,సిరిగిరి శ్రీనివాస్,లాలయ్య,రాజు, బొమ్మ శ్రీధర్,సంతోష్, వెంకటేష్ భాన్సాడ,జుట్టు సాయి, ప్రసాద్, గణేష్ రెడ్డి,ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శివ,రంగు శ్రీనివాస్ గౌడ్, యాకుబ్, శివ నీరుడి,పి శివ,రంగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాం

### తెలంగాణ టిపిసిసి ఉపఅధ్యక్షుడు మాల్ రెడ్డి రంగారెడ్డి





ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని తొర్రూర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి ,మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో పేద బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల పక్షాన నిలుస్తుందని రంగారెడ్డి అన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మంచాల మండలం నుండి మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీమల జంగయ్య యాదవ్ తరుపున పెద్ద ఎత్తున కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచర్ల లాలూ నాయక్,మాజీ ఎంపీటీసీ రామవత్ లాలూ నాయక్, కటోతు లాలూ నాయక్,చీమల గణేష్ యాదవ్,చీమల పాండు యాదవ్,పగడల శ్రీశైలం యాదవ్, జొన్నలగడ్డ రాములు,దేవసూతు శ్రీను,ఎర్రమోర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి.







కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని, గౌరారం గ్రామపంచాయతీ పరిధికి చెందిన, పందిరి సవిన్ తండ్రి సాయిలు 26 కులం ఎస్సీ మాల 06-01-2023 నాడు ఉదయం ఏడు గంటలకు డ్యూటీ నిమిత్తం, గ్రామపంచాయతీ వర్కర్ గా సఫాయి పనిచేస్తూ పనులు ముగించుకొని ఊరికి దగ్గరలో ఉన్న ఊర చెరువుకి వెళ్లి కాలు చేతులు కడుక్కుంటుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మునిగిపోయారు. అతను పడింది ఎవరు చూడలేరు 08-01-2023 నాడు ఉదయం ఎనిమిది గంటలకు గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో, గౌరారం గ్రామ చెరువు దగ్గర్లో ఉన్న మోటారు స్టార్ట్ చేద్దామని ఎలక్ట్రీషియన్ చెరువు వద్దకు వెళ్ళగా నీటి మీద శవం తేలి ఉండడంతో అది గమనించిన అతను మృతుని కుటుంబీకులకు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్, పిట్లం ఇన్చార్జి ఏఎస్ఐ లింబాద్రి, పోలీసులు, అక్కడికి చేరుకొని గజఈతాగాళ్లతో చెరువులో, నుండి శవాన్ని తీయించి మృతుని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఆదివాసిల సమస్యలపై పోరాడుతాం.

- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం.సుధాకర్.
- జిల్లా కలెక్టరేట్ ముట్టడి వాయిదా.



**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య అధ్యక్షతన జరిగినటువంటి తుడుందెబ్బ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని ఆదివాసి గ్రామాల్లో నెలకొన్నటువంటి రిజర్వేషన్లు పోడు భూముల సమస్యలు చాపల చెరువుల సమస్యలు 1/70 చట్టాలపై మాట్లాడుతూ ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ హక్కులను పాలకులు, అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తున్నారని తక్షణమే ఆదివాసీల సమస్యలపై జిల్లా యంత్రంగా స్పందించి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరుతున్నాం. లేనియెడల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈనెల 9వ తారీఖు నాడు ముట్టడి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల హామీ మేరకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటిస్తున్నాం. మా సమస్యలు పరిష్కరించని యెడల మరో కార్యాచరణని తయారు చేసి తేదీలు ప్రకటిస్తామని తెలుపుతున్నాం. సమస్యలపై తక్షణమే స్పందించని ఎడల ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని ఆదివాసి ప్రజానీకం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తున్నాం.

## రైస్ మిల్ దారి ఇవ్వండి

- రైస్ మిల్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి ఆవేదన
- నోటీసులు ఇవ్వకుండా ఇలా చేయడం దారుణం





**ఇబ్రహీంపట్నం,** ఆదిభట్ల మున్సిపాలిటీలోని బొంగుళూరు వద్ద ఔటర్ రింగ్ రోడ్డు వద్ద హెచ్ఎండిఏ డిప్యూటీ తహసిల్దార్ వసుంధర వల్లి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యర్యంలో ఓ ఆర్ ఆర్ బఫర్ జోన్ ను గుర్తించి హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయడం జరిగింది. ఓ ఆర్ ఆర్ భఫర్ జోన్ లో మొక్కలు నాటడం జరిగింది. ప్రస్తుతం బౌండరీలు ఏర్పాటు చేసి కంచె వేసి మొక్కలు నాటడం జరిగిందని హెచ్ఎండిఏ అధికారులు తెలిపారు. అక్రమ కట్టడాలను కూల్చి వేయడానికి వచ్చిన హెచ్ఎండిఏ అధికారులకు స్థానికులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బఫర్ జోన్ ను ఫెన్సింగ్ తో మూసి వేయడం వల్ల వెనకాల ఉన్న వ్యాపార సంస్థలకు రోడ్డు మార్గం లేదని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వసుంధరవల్లి మాట్లాడుతూ మీకు ఏదైనా సమస్య ఉంటే సోమవారం రోజు హెచ్ఎండిఏ కార్యాలయానికి వచ్చి ఆమెను కలవాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లు దారికి అడ్డుగా మొక్కలు నాటడం చాలా విడ్డూరమని ఎలాంటి నోటీసులు లేకుండా మా వ్యాపార సంస్థ దారి మూసేయడం చాలా అన్యాయమని ఇందులో దాదాపు చాలామంది ఆమాలి కూలీలు, ఇతర సిబ్బంది పని చేస్తారని వీరందరి జీవితాలను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని, రైస్ మిల్లుకు వెంటనే దారి ఇవ్వాలని హెచ్ఎండిఏ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ యజమాని నిర్మలేష్, శ్రీనివాస్, లక్ష్మి, యూనియన్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

## సంఘం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(TSUTF) 5వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలో జనవరి 13, 14 తేదీలలో నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించబడును. విద్యాసదస్సుకు మహాసభలకు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరుతూ మహాసభల వాల్ పోస్టర్లు ఆదివారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూరు అవరణం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు ఏర్పడతాయని, ఆశించిన సాకారం కాలేదని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మహాసభల్లో తీర్మానించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, ఈ మహాసభ ను తొర్రూరు డివిజన్ నుంచి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, జిల్లా కార్యదర్శులు బిక్షపతి,వెంకన్న నాయకులు రమేష్,యాకూబ్,వంశీ,పార్వతి,అజయ్, లింగరాజు,వర కుమార్,రాయలు,నరసింహస్వామి,రాజన్న, వెంకటేశ్వర్లు, శేఖర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు 10జీపీఏ సాధించాలి

● పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష సామాగ్రి పంపిణీ
● చకిలేలా మణిరాజ్





**తొర్రూర్** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదో తరగతి వార్షిక పరిక్షల్లో 10జీపీఏ సాధించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు చకిలేల మణిరాజ్ అన్నారు. ఆదివారం మణిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తొర్రూరు మండల కోశాధికారి కాసోజు సాయినాథ్ చారి ఆధ్వర్యంలో తొర్రూరు %గ్రుూ% పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు రాజేష్, చరణ్, శివసాయి పాల్గోన్నారు.


# జన్మదినాలు సేవా కార్యక్రమాలకు నాందిగా మారాలి



జన్మదినాలు సామాజిక సేవా కార్యక్రమాలకు నాందిగా మారాలని సంఘ సేవకుడు,బిఆర్ఎస్ యువజన నాయకుడు చకిలేల మణిరాజ్ అన్నారు.సామాజిక కార్యకర్త చకిలేల మణిరాజ్ జన్మదిన అన్ని పురస్కరించుకొని స్థానికులు,స్నేహితులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మణిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా పోయారులు పంపిణీ చేశారు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పలువురు జర్నలిస్టులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మణిరాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,ఆ ప్రత్యేకమైన రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం తృప్తిని ఇస్తుందన్నారు.ఎన్ని ఏళ్ళు బతకామన్నది ముఖ్యం కాదని ఎంత గొప్పగా బతకామన్నది ముఖ్యమని తెలిపారు.స్థానికుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిరి ఆసుపత్రి ఎండి డాక్టర్ చెరుకుపల్లి సురేష్,ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూర్ అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తూర్పాటి రవి, పేర్ల జంపన్న, కిన్నెర సతీష్, స్థానికులు చిదిరాల నవీన్, జర్నలిస్టులు కొయ్యడ సాంబశివ, పంజాల శ్రీకాంత్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ లారీ ప్రమాదం లో మృతి చెందిన గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సాయం.

● మాలోతు నెహ్రు నాయక్



చిన్నగూడూరు మండలం మంగోలిగూడెం తండాకు చెందిన 8మందికి ఇటీవల కురవి మండలం సోమ్లా తండా వద్ద గ్రానైట్ లారీ లోని రాళ్లు ఆటో మీద పడడం తో ముగ్గురు చనిపోయారు,5గురికి తీవ్ర గాయాలయ్యాయి వారి కుటుంబాలను పరామసించి,నివాళులు అర్పించిన డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భాద్యులు మాలోతు నెహ్రు నాయక్ ,చనిపోయిన సుమన్,శ్రీకాంత్,నవీన్ కుటుంబాలకు 15 వేలు,గాయపడిన లునవత్ వీరన్న,లింగంపల్లి రాంబాబు,శేఖర్ మరియు మిగతా ముగ్గరి కుటుంబాలకు5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.వారు మాట్లాడుతూ ఈ ప్రమాదం చాలా దూరదుష్టకరమని,చనిపోయిన వారు చిన్న వయసు వారుకావడం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు,బాధితులకు న్యాయం జరిగే వరుకు పోరాడుతమని,జిల్లా లో ఉన్న గ్రానైట్ ఇండ్రస్ట్రీ యాజమాన్యం నియమనిబంధనలు పాటించకుండా అధిక ఓవర్ లోడ్ వాహనాలను రోడ్డు మీద రావడం వలన ఈ లాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని,అధికారులు,పోలీస్ వారు వాహనాలకు అనుమతి ఎలా ఇస్తున్నారని,ప్రమాదానికి కారణమైనగ్రానైట్ లారీ డ్రైవర్, ఓనర్,రాళ్లు కొనుగోలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని,వారి నుండి ఎక్కువ నష్టపరిహాన్ని బాధిత కుటుంబాలకు అందజేయాలని,ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబాలను 10లక్షలు ప్రకటీంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంట ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీచైర్మన్ మెరుగు సత్య నారాయణ గౌడ్,కురవి మండల కాంగ్రెస్ నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి ,మండల నాయకులుమాలోతు రాజపుత్,శ్యామల శ్రీనివాస్,డోర్నకల్ మండల అద్యక్షులు డీఎస్ జగదీష్ ఆనంతుల ఉపేందర్ గౌడ్, మాచర్ల వెంకన్న బానోతు రాందాస్,నుధర్ సింగ్,బానోతు కళ్యాణ్,గుగులోతు నరేష్,కోటి కృష్ణ సోషల్ మీడియా సభ్యులు గుగులోత్ నవీన్,అజ్మీరా తరుణ్ తదిదరులు పాల్గొన్నారు

# 24/7 హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సేవలు ప్రతి ఒక్కరు తీసుకొని వినియోగించుకోవాలి

● మంగళ పెల్లి హుస్సేన్
● నూతన కార్యాలను ప్రారంభించిన ఎంపీ మాలోత్ కవిత పాల్గొన్న సభ్యులు



**తొర్రూర్** మహబూబాబాద్ జిల్లా స్థానిక మున్సిపల్ కేంద్రంలో 24/7 హెల్త్ కేర్ రీజనల్ ఆఫీస్ జిల్లా కోఆర్డినేటర్ చందులాల్ ఎండి కోఆర్డినేటర్ రవికుమార్ భాస్కర్ మహబూబాబాద్ జిల్లా భద్రాది కొత్తగూడెం కోఆర్డినేటర్ అనిత ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఎంపీ జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు విశిష్ట అతిథిగా రావడం జరిగింది, గౌరవ అతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ వారి కమిటీ సభ్యులు పాల్గొని ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ సేవలు వినియోగించుకోవాలని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో వారికి తెలియపరచి వారికి అందేలా చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు కేవలము 300 రూపాయలతో ఖమ్మం మహబూబాబాద్ జిల్లా వరంగల్ భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాలలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కవిత, బండమీది సంపత్, జిల్లా ప్రతినిధి శ్రీరాం ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, రాష్ట్ర కమిటీ మెంబర్ అనపర్తి శ్యాము రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్ రూలర్ ప్రెసిడెంట్ చిట్టిబాబు, కురవి మండలం సురేష్, కేసముద్రం మండలం లింగమూర్తి,కరుణాకర్, విద్యార్థులు, మండల కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు,

# పారిశుద్ధ కార్మికుల తో చెత్త ను శుభ్రం చేపించిన మున్సిపల్ చైర్ పర్సన్



**మేడ్చల్** ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని 18వ వార్డు కరీంగుడా రోడ్డు ఇరుప్రక్కల పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికుల తో శుభ్రం చేపిస్తున్న ఘట్కేసర్ మునిసిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాట్లాడుతూ ఒక పక్క మునిసిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు దుమ్ము ధూళి లెక్కచేయకుండా తమ విధులు నిర్వహిస్తూ రోడ్డుపై, చెత్త లేకుండా శుభ్రం చేస్తూ ఉంటే మరోపక్క కొంత మంది ప్రజలు మూర?ంగా చెత్త బండి కి డబ్బులు చెల్లించకుండా ఉండాలని ఉద్దేశంతో తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో నుంచి చెత్త తెచ్చి రోడ్ల పైన ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు, దీంతో చెత్త పై ఈగలు పేరుకుపోయి, కుక్కలు మరియు పందులు రోడ్లపై ఉన్న చెత్తను చిందరవందర చేస్తూ రోడ్లు మరియు కాలనీలు చెత్తమయంగా మారుతున్నాయి. ప్రభుత్వం ఒకపక్క ఆరోగ్యం పట్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పిన కొంత మంది ప్రజలు దానికి విరుద్ధంగా సమాజానికి కీడు చేసే విధంగా మారుతున్నారు, పారిశుద్ధ్య కార్మికులు కూడా మనలాంటి మనుషులు అని గుర్తించి వారికి శ్రమను తగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజల్లో చైతన్యం వచ్చి ఘట్కేసర్ మున్సిపాలిటీ ని పరిశుభ్రంగా ఉంచుకున్నచో మనం మనతో ఉన్న ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండొచ్చని కోరాతు మరొకసారి చెత్తను చెత్త వాహనానికి అందించలాని ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలను కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుతాది రవీందర్, శానిటేషన్ సూపర్వైజర్ రాములు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీ రేవంత్ రెడ్డిని కలిసిన తొర్రూరు కాంగ్రెస్ నాయకులు



**తొర్రూర్** తెలంగాణ రథసారథి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని వారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిపి శాలువతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గం గురించి రేవంత్ రెడ్డితో చర్చించారు. వారితో పాటు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, పాలకుర్తి మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ రుక్మిణి కళ్యాణం



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మురళీకృష్ణ మందిరంలో ఆదివారం మాతృమండలి ఆధ్వర్యంలో మాసెట్టి జమున రమేష్ ల సహకారంతో సుందర రుక్మిణి సత్యభామ సహిత శ్రీకృష్ణ కళ్యాణము ఘనంగా నిర్వహించారు.
ఈ కళ్యాణం ను సుందర సత్యం మా శెట్టి జమున రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి పుస్తె మెట్టలను స్థానిక కౌన్సిలర్ భూసాని రాము రమ ,లక్ష్మణ్ దంపతులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సుఖశాంతులతో ఉండాలని ఆరోగ్యంగా ఉండాలని పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాతృమండలి సభ్యురాలు అన్నపూర్ణ,వెంకట లక్ష్మి ,అరుణ,భక్తులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మహాసభ కు తరలిన జర్నలిస్టులు



హైదరాబాద్లో ఉన్న పాతాలు చెరువులో ఆదివారం రోజున జరుగుతున్న తెలంగాణ వర్కింగ్ జనరల్ జరుగుతున్న ద్వితీయ రాష్ట్ర మహాసభ పీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ మహాసభ ను విజయవంతం చేయడం కోసం తొర్రూర్ ప్రాంత జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి మరియు ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ తో పాటుగా వినోద్ రెడ్డి, ప్రసాద్,ఇమ్మడి రాంబాబు జిలకర రాజు ,శ్రీధర్, విక్రం, సంతోష్, భద్రాచారి అమీర్ శివ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com